**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త


ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 12 మే 2025 పేజీలు : 8 వేల : 2.00



## రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని డిప్యూటీ సీఎం




తెలంగాణ రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 51,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని, ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తినిచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారని, అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చామన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇంధనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయని, హెూదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుందని, గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్‌గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నారని తెలిపారు. తాజా పథకంలో విద్య, వివాహ రుణంలో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు.

## వికారాబాద్ జిల్లాలో దుర్వాసనతో ప్రజల ఆగ్రహం




వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలోని దోర్నాల్ గ్రామస్తులు మరియా ఫీడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామని, ఫ్యాక్టరీని అక్కడి నుంచి తరలించాలంటూ ఆందోళనకు దిగారు. దుర్వాసన భరించలేక ఫ్యాక్టరీకి తరలించే పశు కాళేబరాల వాహనాలను సోమవారం రాత్రి అడ్డుకున్నారు. ఆ ఫ్యాక్టరీలో పశు కళేబరాల (బొక్కల)నుంచి బిర్యానీలోకి వాడే నూనె, కోళ్ల, చేపల దాణా, సెంట్?లోకి లిక్విడ్?తయారు చేస్తున్నారని ఆరోపించారు. తమకు దుర్వాసన వస్తున్నా కొందరు ఆ ఫ్యాక్టరీకి వత్తాసు పలుకుతున్నారని, వారి ఇంటి దగ్గరలో ఆ కళేబరాలు వాహనాలను నిలిపేసి నిరసన తెలిపారు. సోమవారం రాత్రి నుంచి వాహనాలు గ్రామంలో నిలిపివేయడంతో గ్రామమంతా కంపుతో నిండిపోయింది. మంగళవారం ఉదయం గ్రామంలోని శివాజీ విగ్రహం వద్ద రోడ్డుపై అడ్డంగా వాహనాలను పెట్టి బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీ పెట్టినప్పటి నుంచి అందరూ అనారోగ్యం భారిన పడుతున్నారని, పశువులు,కోళ్లు చనిపోతున్నాయన్నారు. విషయం తెలుసుకున్న వికారాబాద్?ఆర్డీవో వాసుచంద్ర, డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, అక్కడికి వచ్చి గ్రామస్తులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, నిత్యం తాము కంపు కంపు మధ్య బతుకుతున్నామని, అధికారులు కూడా కంపు భరించాల్సిందే అని ప్రజలు మంకుపట్టు పట్టుకొని కూర్చున్నారు. కంపెనీని మూసివెయ్యాలని పట్టుపట్టడంతో పీసీబీ ఏఈఎస్ సుదర్శన్, ఏఈఈ శరత్ అక్కడికి వచ్చారు. పరిశీలన జరిపి కంపెనీని సీజ్ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా



**–పేద ప్రజల ఆనందమే మాకు ముఖ్యం...**
**–మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క...**

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచర్ల గ్రామంలో జరిగిన ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సుమారు 24 లక్షల 50వేల ఇందిరమ్మ ఇల్లు కట్టిన ఘన చరిత్ర మన ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని, ప్రతి ఊళ్లో గుడి ఉందో లేదో తెలియదు కానీ ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తాయని, ఆనాడు పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం వాళ్ల సోకులకి వాళ్ళ అందానికి వాళ్లు నివసించడానికి ఇళ్ళకి డబ్బు ఖర్చు పెట్టారే తప్ప పేదోడు ఉండటానికి ఒక గూడు కట్టాలని కనీస విజ్ఞత, జ్ఞానం కూడా ఆనాటి పెద్దలకు రాకపోవటం బాధాకరం అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మలు చూపించి పేపర్లలో, టీవీలలో ఇదిగో ఈసారి నేను గెలిస్తే ఇగో నీకు ఇటువంటి ఇల్లు ఇస్తానని అద్భుతమైన బొమ్మల చూపించి బొమ్మలతో కాలయాపన చేసి రెండుసార్లు ఆనాటి పెద్దలు పరిపాలించారని మండపడ్డారు. ఆ పది సంవత్సరాలలో 93,000 ఇల్లు టెండర్లు పిలిచి పూర్తి చేసింది కేవలం 60 వేల చిల్లర అని, మిగిలిన 30 వేల ఇల్లు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయని అన్నారు. ములుగు నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇండ్లు, ఐటిడిఏ పరిధిలో మరో 1,500 ఇండ్లను మంజూరు చేశామని, మంత్రిగా సీతక్క అభ్యర్థన మేరకు ములుగు ప్రాంతానికి అదనంగా మరో 1,000 ఇండ్లు మంజూరు చేస్తున్నట్టు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, ప్రతి గ్రామంలో కనీసం 60 మంది అర్హులు ఉన్నా, ప్రస్తుతం ఒక్కో గ్రామానికి 25 ఇండ్లే కేటాయించగలిగామని, భవిష్యత్తులో అన్ని అర్హులకూ ఇండ్లు మంజూరవుతాయని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని, కలెక్టర్లకే ఇసుక కూపన్ల పంపిణీ బాధ్యతలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుంది, కావున రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో భూ సమస్యల పరిష్కారానికి రైతులు అధికారుల చుట్టూ తిరిగారని, ఇప్పుడు రెవెన్యూ అధికారులు ప్రజల చెంతకే వస్తున్నారని మంత్రి గుర్తుచేశారు.

## ఢిల్లీలోని ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేస్తే జరిమానా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా




స్కూళ్లల్లో ఢిల్లీలోని ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేస్తే రూ. లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు జరిమానాలను ఎదుర్కోవలసి ఉంటుందని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా హెచ్చరించారు. ఢిల్లీ స్కూల్ ఎడ్యుకేషన్ ట్రాన్స్‌పరెన్సీ ఇన్ ఫిక్సేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఫీస్ బిల్ - 2025 డ్రాఫ్ట్‌కు ఢిల్లీ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ బిల్ ద్వారా ఢిల్లీలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజు పెంపునకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఫీజు పెంపుపై నిరసనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ బిల్లును ఆమోదించడానికి త్వరలో అత్యవసర అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఢిల్లీ విద్యా శాఖ మంత్రి ఆశిశ్ సూద్ మాట్లాడుతూ స్కూల్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మూడు అంచెల కమిటీలను ఏర్పాటు చేయాలని బిల్లు ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. స్కూల్ స్థాయి కమిటీలో పాఠశాల నిర్వహణ చైర్‌పర్సన్, సభ్య కార్యదర్శిగా ప్రిన్సిపాల్, ముగ్గురు ఉపాధ్యాయులు, ఐదుగురు తల్లిదండ్రులు ఉంటారని వివరించారు. ఇది పాఠశాల యాజమాన్యంతో ఫీజు పెంపు ప్రతిపాదనలను చర్చిస్తుందన్నారు. ఇక్కడ సమస్య పరిష్కారం కాకుంటే జిల్లా స్థాయి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అక్కడ కూడా పరిష్కారం లభించకుంటే ఫీజు పెంపుపై రాష్ట్ర స్థాయి కమిటీ అంతిమ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఈ నిర్ణయం మూడు విద్యా సంవత్సరాలు చెల్లుబాటు అవుతుందని మంత్రి పేర్కొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## మోటార్ల దొంగలను పట్టుకున్న పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 11 (మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం నరసింహసాగర్ గ్రామానికి చెందిన లవుడియా తులసి రామ్ అనే వ్యక్తి తన వ్యవసాయ పొలం లో ఉండాల్సిన మోటార్లు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించినారని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సుజాతనగర్ పోలీసు వారు కేసు నమోదు చేసి దొంగల గురించి విచారిస్తుండగా నరసింహసాగర్ గ్రామానికి చెందిన బాధావత్ నరేందర్ మరియు అతని తమ్ముడు బాదావత్ గణేష్ అని ఇద్దరు వ్యక్తులు తులసిరాంకు చెందిన మోటార్లు దొంగలించినారని సమాచారం మేరకు ఎస్సై రమాదేవి తన సిబ్బంది తో కలిసి సర్వారం నుండి నరసింహ సాగర్ వైపు వెళుతున్న బీటీ రోడ్డు మీద వాహన తనిఖీలు చేస్తుండగా ఇట్టి ఇద్దరు వ్యక్తులు నడుచుకుంటూ వస్తూ పోలీసు వారిని చూసి భయపడి పారిపోతుండగా పోలీస్ వారు అట్టి ఇద్దరు వ్యక్తులను వెంబడించి పట్టుకొని విచారించగా వారిద్దరూ కూడా తులసీరాం కు చెందిన వ్యవసాయ పొలం నుండి మోటార్ ను దొంగలించి అట్టి మోటార్లు సుజాతనగర్ గ్రామ శివారులో ఉన్నటువంటి కోమారి అప్పారావు స్క్రాప్ షాప్ వద్ద అమ్మినామని నేరాన్ని ఒప్పుకోని అట్టి డబ్బులు ఇద్దరు అన్నదమ్ములు కూడా సమానంగా పంచుకొని ఖర్చు పెట్టుకోగా మిగిలిన డబ్బులు తీసి చూపించగా పోలీస్ వారు అట్టి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిద్దరి వద్ద నుంచి డబ్బులు స్వాధీనం చేసుకోవడం జరిగింది . అనంతరం సుజాత నగర్ గ్రామ శివారులో ఉన్నటువంటి కోమారి అప్పారావు స్క్రాప్ షాపు వద్దకు వెళ్లి వీరిద్దరూ దొంగలించిన అమ్మిన మోటార్ ను చూపించగా అట్టి స్క్రాప్ షాప్ యజమాని కోమారి అప్పారావును అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి వీరిద్దరూ అమ్మిన మోటార్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం ఎస్ ఐ రమాదేవి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు పంపించడం జరిగింది.

## ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు




**జైనూర్ జూన్ 11 ( మాన వార్త )** ప్రతినిధి జైనూర్ మండల భూసేమేట గ్రామం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ తక్షశిల తెలిపారు. ఆసక్తిగల ఎస్టీ విద్యార్థులు ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. %బూజ% లో పొందిన మార్కుల మార్క మెరిట్ ప్రాతిపదికన సీట్ ఇవ్వబడును. ప్రవేశానికి సంబంధిత ధ్రువపత్రాలను కళాశాలలో అందజేయాలన్నారు.

## నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారులకు శిక్షణ కార్యక్రమం



**చేగుంట జూన్ 11(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన పదాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ శ్రీనివాసరావు హాజరై పలు సూచన సలహాలు తెలియజేశారు, సంఘాలను ఏ విధంగా అభివృద్ధి పరచుకోవాలి, కనీసం నెలకు 20 నుండి 30 వేల రూపాయల వరకు ఏ విధంగా ఆదాయం పొందాలి, పలు అంశాలపై సీఆర్పీలు వారికి అవగాహన కల్పించారు, అనంతరం ఐకెపి కార్యాలయ ఆవరణలో నా మొక్క నా బాధ్యత భాగంగా మొక్కలు నాటారు, ఈ సందర్భంగా డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పదాధికారుల వారి కాలపరిమితి దాదాపు మూడు సంవత్సరాలు ఉంటుందని మూడు సంవత్సరాల కాలంలో సంఘాలు ఆర్థిక అభివృద్ధి ఏ విధంగా సాధించాలి, సామాజిక అభివృద్ధి ఏ విధంగా చేయాలని అంశాలపై వారికి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు, ప్రభుత్వం అమలు చేసే సామాజిక కార్యక్రమాలు అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి వంటి వాటిపై కూడా వారికి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిపిఎం జాన్ కెనడి, ఏపీఎం లక్ష్మీనరసమ్మ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, సీఆర్పీలు శోభ, అనురాధ, సీసీలు రామస్వామి, గడ్డం స్వామి, శ్వేత, అంజ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత దేవాలయ 20వ వార్షికోత్సవ ఉత్సవాలు



**చేగుంట జూన్ 11(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు 20 వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా నేడు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకము పూజ ఆవాహిత దేవత పూజ నగరేశ్వర స్వామి వారికి విశేష పల పంచామృతాలతో అభిషేకం ఏకాదశ రుద్రాభిషేకం తో పాటు 108 మంది ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు అనంతరం మూలమూర్తికి హరిద్వార్చన 100 కిలోల పసుపు కొమ్ములతో అమ్మవారికి అర్చన చేయడం జరిగింది, అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమరిపించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, వార్షికోత్సవ ఉత్సవాలకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరకు శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన అంశాలు వాళ్ళతో ఘనంగా సన్మానించారు అనంతరం నాగరాజు శర్మ మాట్లాడుతూ ఇంటింటాయ్ బట్టన్ ఇంతే అన్న విధంగా దేవాలయం దినదిన అభివృద్ధి చెందడం జరుగుతుందని 20వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి 100 కిలోల పసుపు కొమ్ములతో అర్చన చేయడం జరిగిందని అదేవిధంగా సామూహిక కుంకుమార్చన అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అమ్మవారి కృపా కటాక్షాలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగేష్, దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి రఘురాములు, తొడుపునూరి హనుమయ్య, వెలది బాలేశం, నాగభూషణం, ఆయుత పరంజ్యోతి, మహేష్, రాఘవ, బచ్చురమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్, వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల చంద్రశేఖర రావు మద్దతుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 11 వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మద్దతుగా బి ఆర్ కే భవన్ కు కార్పొరేటర్లు,బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో తరలి వెళ్లిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు న్యాయ విచారణ కమిషన్ (జస్టిస్ పిసి ఘోష్ కమిషన్) కమిషన్ ముందు హాజరయ్యేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరయ్యారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్ ఏకే మురుగేష్ , అనిల్ కిషోర్ గౌడ్, అమిరుద్దీన్,జీకే హనుమంతరావు,చిన్న యాదవ్ లడ్డు నరేందర్ రెడ్డి, హేమంత్ పటేల్,శివ గౌడ్,చిందం శ్రీనివాస్,అరుణ్ రావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**నిజాంపేట జూన్ 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేటమండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కేశల యాదగిరి 31వేల సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడంతో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అనూపరాజు,చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్లా లక్ష్మణ్ గౌడ్,యాడారంయాదగిరి, జెల్లా వెంకట్ గౌడ్, కేశాల రాములు,జెల్లా అశోక్ గౌడ్, యాడారం నారా గౌడ్,షేర్ పల్లి హుస్సేన్, గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్క్లేవ్లో సిసి రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**మల్కాజిగిరి జిల్లా – మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**
మచ్చబొల్లారం 133వ డివిజన్ పరిధిలోని రాయల్ ఎన్క్లేవ్ కాలనీలో రోడ్ నెం. 6 మరియు రోడ్ నెం. 2 పై సిసి రోడ్డు అభివృద్ధి పనులను కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించారు. మొత్తం రూ. 49.5 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ. అభివృద్ధి పనుల్లో భాగంగా ఇప్పటికే డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం కాలనీలో 90%కి పైగా ఆక్యుపెన్సీ ఉండటంతో రోడ్డు అభివృద్ధి అత్యవసరంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయల్ ఎన్క్లేవ్లో జీవన ప్రమాణాలు మరింత మెరుగవుతాయి. సమాజ శ్రేయస్సు కోసం అందరి ఐక్యత, సమిష్టి కృషి, చిత్తశుద్ధి గల నాయకత్వం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైంది. ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాలనీవాసులు మరియు నాయకులుసురేందర్, శ్రీనివాస్ ఆర్. డి., నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రావు, నాగిరెడ్డి, రాజు, అశోక్, రామలింగం, చైతన్య, స్వప్న, వీణ, శీర్ష, భారతి, అనిత, గీత, మంజుల, అరుణ, పద్మ, మల్లేశ్వరి, ప్రమీలత, సురేందర్రావు, అనూష తదితరులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలుసురేందర్ రెడ్డి, నవీన్, లడ్డు, కొండల్ రెడ్డి, స్వామి, విష్ణు, సందీప్, ఆనంద్, రమేష్, వెంకటేష్ గౌడ్, రాము, సెల్వరాజ్, ప్రభాకర్ ఎస్ ఎస్ , కరుణాకర్, సురేందర్, నర్సింహ, దేవా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యేంతవరకు పనులను కొనసాగించలేం



**నిజాంపేట జూన్ 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
సర్పంచ్ల పదవికాలం ముగిసినా గత 16 నెలల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎటువంటి నిధులు రాకపోవడంతో ఆర్థిక సంబంధిత పనులు అయిన చెత్త సేకరణ,ట్యాంకర్ నిర్వహణ, పిడబ్ల్యూఎస్ మోటర్ల మరమ్మతులు కొనుగోలు పైప్లైన్ లీకేజీలను అరికట్టడం,బ్లీచింగ్ పౌడర్ ఇతర పారిశుధ్య సామగ్రి కొనుగోలు,వీధి దీపాల నిర్వహణ,కార్యాలయ నిర్వహణ ఖర్చులు ఉద్దేర మాయొక్క జీతం నుండి అప్పుల ద్వారా నిర్వహించడం జరిగిందని కార్యదర్శులు అన్నారు. రోజురోజుకూ ఆర్థిక భారం పెరుగుతు పోవడం ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు విడుదల కాకపోవడం వల్ల ఆర్థిక సంబంధిత పనుల నిర్వాహణ నిలిపివేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర పిలుపు మేరకు పంచాయతీ ట్రాక్టర్ తాళం చెవులని నిజాంపేట మండల పంచాయతీ అధికారి ప్రవీణ్, అప్పగించడం జరిగిందన్నారు. రేపటినుండి నుండి చెత్త సేకరణ చేయబడదని అలాగే ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యేంతవరకు ఎట్టి ఆర్థిక సంబంధిత పనులు కూడా నిర్వహించలేమని ఫేషియల్ రికగ్నిజేషన్ డిఎస్ఆర్ ఆప్,ఇతర డిపార్ట్మెంట్ పనుల ఒత్తిడి ఎక్కువైన పట్టించుకొని కారణంగా అవసరమైతే సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు నర్సింలు, ప్రశాంత్ గౌడ్, చంద్రహాస్,యాదవ లక్ష్మీ భాగ్యలక్ష్మి,మమత, ప్రేమ,కవిత,నాగలక్ష్మి, రాము,శ్యామల,తదితరులు పాల్గొన్నారు.

## వాయిద్యా బ్యాండ్ కళాకారుల నూతన మండల కమిటీ ఎన్నిక




**నిజాంపేట జూన్ 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
తెలంగాణ వాయిద్యా బ్యాండ్ కళాకారుల నూతన మండల కమిటీని బుధవారం స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు నాగేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సుంచు ఎల్లం,ఉపాధ్యక్షులుగా బెల్ల సిద్ధరాములు,కార్యదర్శి లద్దస్వామి,ఉప కార్యదర్శిగా శివ కుమార్,కోశాధికారిగా సురేష్,సెక్రెటరీ దొమ్మటరాజు,సలహాదారులుగా రాజయ్య, దయాకర్ కోతి రాములు,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నాగేందర్ మాట్లాడుతూ డీజేలు సన్నాయిలతో వాయిద్య బ్యాండ్ కళాకారుల జీవన ఉపాధి కోల్పోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాయిద్య బ్యాండ్ కళాకారులకు రుణ సౌకర్యం కల్పించాలని నిరుపేద వాయిద్య బ్యాండ్ కళాకారులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలన్నారు. 60 ఏళ్ల పైబడ్డ బ్యాండ్ కళాకారులకు 5వేల రూపాయల పింఛన్ అందించేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సీనియర్ వాయిద్య కళాకారుడు గరుగుల రాజయ్య,ను శాలువాతో సన్మానించి మెమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాయిద్య బ్యాండ్ కళాకారుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ



**తూప్రాన్,జూన్ 11(మన వార్త ప్రతినిధి,పి. ఆంజనేయులు గౌడ్)**తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన నిజమైన అర్హులకి పట్టాలు అందజేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి, బాణాపురం రాజు, తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మామిండ్ల కృష్ణ, బజారు విశ్వరాజ్, నాగరాజు గౌడ్, కుమ్మరి రఘుపతి, ఎండి ఉమర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**వేములవాడ , జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు. 2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టెందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండు తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట,మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యం అమ్మ మాట అంగన్ వాడి బాట



**వేములవాడ , జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్నసిరిసిల్ల జిల్లా మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలోఅమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమన్ని నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం గారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని మరియు ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రైవేటుబడులకు ధీటుగాపూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు మరియు ఆట వస్తువులు,ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు – త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను కొట్టారు . ఈ కార్యక్రమంలో సిడిపివో సౌందర్య గారు,సూపర్ వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది .

## అంగన్వాడీల బడిబాట..




**తూప్రాన్, జూన్ 11 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ మున్సిపాలిటీలో అంగన్వాడి సూపర్వైజర్ శివకుమారి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి, మండల విద్యాధికారి సత్యనారాయణ లు ముఖ్యఅతిథిగా హాజరై బడిబాటను ప్రారంభించారు. పుట్టకోట అంగన్వాడి సెంటర్ నుండి స్థానిక గ్రంధాలయం వరకు బడిబాట ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీలో పిల్లల పేర్లను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు తల్లులకు సూచించారు.

## అంగన్వాడీలో ఎగ్ బిర్యానీ



**-తల్లులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన...**
**తూప్రాన్, జూన్ 11 (మన వార్త ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీ లోని 8వ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల తల్లులతోటి సెక్టర్ సూపర్వైజర్ శివకుమారి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంగన్వాడి ప్రాముఖ్యత, 3-6 పిల్లలు ప్రీస్కూల్ కార్యక్రమాలు నేర్చుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, బ్రెయిన్ డెవలప్మెంట్, శారీరక అభివృద్ధి తో పాటు మానసిక అభివృద్ధి ఎలా జరుగుతుంది అనేది చెప్పడం జరిగింది. అంగన్వాడి విద్య పిల్లలకు పునాది లాంటిదని ప్రతి ఒక్కరు తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలనీ తల్లులకు చెప్పడం జరిగింది. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ గర్భిణి ,బాలింత తల్లులకు, పిల్లలకు ఎగ్ బిర్యాని చేసి పెట్టడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శివకుమారి, అంగన్వాడీ టీచర్లు ఇందిరా, రేణుక, శ్రీలత, ఉమా, పద్మ, సుకన్య, మమత మరియు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## కొత్తగట్టు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా




**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..**
**శంకరపట్నం:జూన్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కొండపై కొలువైన శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతానని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని మత్స్య గిరీంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ శ్రీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేశానని,ఇక ముందు కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కొత్తగట్టు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం కల కొత్తగట్టు ఆలయానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని,భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై కొత్త పాలకవర్గం దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఇంతకు ముందు ఆయన గోపుర నిర్మాణాల పనులకు భూమి పూజ చేశారు. సమావేశానికి ముందు ఆలయ కార్యనిర్వాహణాధికారి అధికారి కె. సుధాకర్,ధర్మకర్తల మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్ గా కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరెం రాజిరెడ్డి,ధర్మకర్తలుగా తాడిచేర్ల తిరుపతి,ఎడ్ల తిరుపతి,రామగిరి తిరుమల, కె. రత్నం, కె,లక్ష్మణరావు, ఎం. రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కేశవపట్నం రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 79 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,మండల మహిళా అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ,వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానం ఉన్న కొండ చుట్టూ ఘనంగా గిరిప్రదక్షిణ



**మల్యాల, జూన్ 11(మన వార్త ప్రతినిధి)**
పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారు వెలసిన కొండ చుట్టూ గిరిప్రదక్షణను ఘనంగా నిర్వహించారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ చేస్తే సకల దేవతల కృపకు పాత్రులవుతామని, బాధలు కష్టాలు తొలగిపోయి సకల కార్యాలు సిద్ధిస్తాయని జీవితంలో సంతోషంగా ఉంటామని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మాట్లాడుతూ.. భారతదేశాన్ని దేవుని పేరుతో ఒకటి చేయాలని, దేవాలయ ఏకీకరణ, హిందూ ధర్మ రక్షణే ప్రధాన ధ్యేయమన్నారు. ఒక భక్తునికి అన్యాయం జరిగితే అన్ని దేవాలయాలు ఆ అన్యాయాన్ని భక్తులందరికి తెలియజేసేలా దేవాలయాల ఏకీకరణ జరగాలన్నారు. ఈ ప్రదక్షిణలో మాజీ ఎంపీపి దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ తో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారంను అందించండి



**-ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ...**
**శంకరపట్నం:జూన్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన కార్మికులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కే,నీరజ అధ్యక్షతన మరియు శ్రీనివాసరావు దేశ్ముఖ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో మధ్యాహ్న భోజనం వండే విధానం పరిసరాల పరిశుభ్రత మరియు మెనూ పాటిస్తూ మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు పోషకాలతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు,మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సీఆర్పి మహేష్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## 108 పుష్పాలతో శ్రీ స్వామివారికి అష్టదళ పాదపద్మార్చన



**-అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ బుధవారం రోజు చేయగా భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. వైభవంగా స్వర్ణగిరీశుని జ్యేష్టాభిషేకం ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జ్యేష్ఠ మాసం పౌర్ణమి జ్యేష్ఠ నక్షత్రమును పురస్కరించుకొని శ్రీవారి జ్యేష్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారికి ఉదయకాల ఆరాధనలు పూర్తి చేసిన తరువాత ఆలయంలోని అష్టలక్ష్మి మంటపంలో శ్రీ దేవి భూదేవి సమేతంగా శ్రీ వారి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. అనంతరం అనేక పుణ్య తీర్థములు , సుగంధ ద్రవ్యములతో నిండిన 108 కళశములను ఉంచి శాస్త్రోక్తంగా అర్చించారు. అనంతరం పుణ్యాహవచనం , విష్వక్సేనారాధన గావించి శ్రీ వారిని షోడశోపచారములతో పూజించారు. తరువాత శ్రీ వారికి 108 కలశముల పుణ్య తీర్థములతో అభిషేకించారు. అభిషేకానంతరం స్వామి వారి స్వర్ణ కవచములను సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంటేశ్వరు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధానార్చకులు తిట్టకవి శ్రావణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## నాటు సారా బట్టీలపై కల్వకుర్తి ఎక్సైజ్ దాడులు



**కల్వకుర్తి. జూన్ 11 మన వార్తా ప్రతినిధి**
**-400 లీటర్లు బెల్లం పానకం,10 లీటర్లనాటుసారాపట్టివేత. ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి...**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి ఎక్సైజ్ పరిధిలో కమల్ పూర్, గోకారం, చారగొండ పలు గ్రామాలలో నాటు సారా తయారు కేంద్రాలపై అకస్మాత్తుగా దాడులు జరిపి 400 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేయడంజరిగింది,అంతేకాకుండా ఒక కేసు నమోదు చేసినట్టుగా, చారగొండ గ్రామంలో గీత కార్మిక లైసెన్స్ కలిగిన కొందరు వ్యక్తులు అక్రమంగా నాటు సారాను తయారు చేస్తున్నారని సమాచారం మేరకు అట్టి వ్యక్తుల యొక్క లైసెన్సు రద్దుచేసి కేసు నమోదు చేసినట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారి సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు,ఈ దాడులలో ఎన్ ఫోర్స్ మెంట్ మహబూబ్ నగర్ కల్వకుర్తి ఎక్సైజ్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించారు,ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి, ఎస్సై నాగరాజు, సిబ్బంది దూద్య మహేష్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 29 వ కొండగట్టు గిరిప్రదక్షిణ




**కొడిమ్యాల: జూన్ 11 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు 29 వ గిరి ప్రదక్షిణ బుధవారం రోజున చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు గిరి ప్రదక్షిణ కి దాదాపు 6000 మంది రావడం చాలా సంతోషమని అన్నారు. ఇద్దరు రిటైర్డ్ దేశ సైనికులను శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులు ,దాతలు ఇచ్చిన పెన్నులను విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల గిరి ప్రదక్షిణ భక్తులు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, కొడిమ్యాల, మల్యాల మండలంలో ని వివిధ గ్రామాల భక్తులు, ప్రజలు ,మహిళలు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట జూన్ 11 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో భాగంగా దుబ్బాకనియోజకవర్గంలోని చేగుంట మండలం వడియరం గ్రామంలో 32 మంది నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు బుధవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క గ్రామానికి కూడా పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు బాగుపడతారని ఉద్దేశంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అందుకే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఒక హామీ అని, పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు,కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్, దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాముద్దీన్,దుబ్బాక యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సాయికుమర్ గౌడ్, వెంగళరావు, ఆగమయ్య, గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్,బండారి పోచయ్య ,రాజ్ పటేల్ ,సిరిగిరి ఏల్లం, ఇందిరమ్మ. కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు ఘోర అవమానం పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**కల్వకుర్తి. జూన్ 11.మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. జాతీయ జెండా లో ఉన్న మూడు రంగుల త్రివర్ణ పతాకానికి చివరలో చినిగిపోయి ఉన్న కానీ అధికారులు మాత్రం జెండా వైపు కన్నెత్తి చూసే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి ప్రతిరోజు వస్తూ ఉంటారు. కల్వకుర్తి మున్సిపల్ అధికారులు,సిబ్బంది తరుచూ ఆఫీస్ లో ఉంటారు.అయితే రోజు జాతీయ జెండా రేప రేపలాడుతున్న తీరును చూస్తున్నారు కానీ, జెండా చినిగిపోయి ఉన్నదా లేదా అని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు.జాతీయ జెండా అని ఆగస్ట్ 15, జనవరి 26 నాడు గౌరవించడం కాదు అని, భారత జాతీయ జెండాను ప్రతీ రోజు గౌరవించుకోవాలని కల్వకుర్తి పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జాతీయ పతాకానికి విలువ లేకుండా పోయిందని కల్వకుర్తి పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ కుటుంబానికి భద్రత చెక్ ను అందజేసిన సిపి సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ జూన్11(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఈ ఏడాది జనవరి 28వ తేదీన మరణించిన కానిస్టేబుల్ వెంకటరమణ కుటుంబానికి పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసి 7లక్షల 72వేల 637రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన కానిస్టేబుల్ భార్య వాణి అందజేశారు. ప్రస్తుతం మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు.ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి,సూపరింటెండెంట్ రామాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ



**–కలెక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి..**

**హనుమకొండ జూన్ 11(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ జిల్లాలో వివిధ ప్రచార, ప్రసార మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిన్న మంగళవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓకు ఆదేశాలు జారీ చేసారు. కలెక్టర్ ఆదేశాలకు స్పందించిన డీఈఓ సర్క్యులర్ జారీ చేశారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతికి టి యు డబ్ల్యు జే హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం ప్రశాంత్, తాళ్ళపల్లి వేణుగోపాల్, యూనియన్ నాయకులు పొగాకుల అశోక్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగే శ్రీనివాస్, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజేందర్, రాజన్న,సతీష్, ఆదర్శ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ ఈదురుగాలూలకి మూడు కుటుంబాల ఇండ్లపై పడిన చెట్టు



**జైనూర్ జూన్ 11 ( మన వార్తా )**
ప్రతినిధి సిర్పూర్ యు మండలంలోని గాయల పలైన కూటింబికులు విషయం తెలుసుకొని వెళ్లి పరమర్శించిన జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు ,మరియు సిర్పూర్ యూ మండల రామకృష్ణ ఈ రోజు సిర్పూర్ యూ మండలం మహాగం గ్రామంలో అలీగూడ మంగళవారం. భారీ ఈదురుగాలలతో పెందోర్ వారి కూటింబికుల మూడు ఇండ్ల పై విరిగిపాడిన చింతచ్చేట్టు విషయం తెలుసుకొని మండల మరియు గార్లతో కలిసి వెళ్లి గాయలపలైన కూటింబికుల ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకొని గ్రామస్తులతో మాట్లాడి పంచనామా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్ , నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం



**జూన్ 11 మన వార్త ప్రతినిధి**
**–ఈ విద్యా సంవత్సరం 230 రోజుల పనిదినాలు..**
**–ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు అమలు చేయాలి..**

నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నాం. సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు.గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ నూతన విద్యా సంవత్సరం 2025–26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు.పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు.ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు డిఈఓ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను రూపొందించి, ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని, ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశాలు అమలు చేయాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## మాన్సూన్ పనులను హైడ్రా అప్పగించడం పై బీజేపీ కార్పొరేటర్లు
## జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** జిహెచ్ఎంసి పరిధిలో మాన్సూన్ పనులను పూర్తిగా హైడ్రా సంస్థకు అప్పగించడం పై బీజేపీ కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్, శ్రీవాణి, మహేందర్ తదితరులు జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌ను కలిసి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,"ఎమర్జెన్సీ పరిస్థితుల్లో చెట్లు కూలినా, నాలాలలో ప్రజలు చిక్కుకుపోయినా, వరద సమస్యలపై జిహెచ్ఎంసి ట్రాక్టర్ టీమ్స్ అద్భుతంగా స్పందించాయి. అలాంటి అనుభవం లేని హైడ్రాకు ఈ పనులను అప్పగించడం సమన్వయ లోపానికి కారణమవుతుంది" అని తెలిపారు.అలాగే నగరంలోని ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రాధాన్యత చూపాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు వేగవంతం చేయాలని కమిషనర్‌ను కోరారు.చెరువుల బండ్ నిర్మాణాలకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని,మురుగు నీటి డైవర్షన్ ద్వారా మాత్రమే దోమల నియంత్రణ సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.ఈ విషయంపై కార్పొరేటర్లు కమిషనర్‌ను కోరిన ప్రధాన డిమాండ్లు.హైడ్రా, జిహెచ్ఎంసి, కార్పొరేటర్లు కలిసి మాన్సూన్ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వెంటనే స్పందించే ప్రత్యేక టీమ్స్ సిద్ధంగా ఉంచాలి.ఇంకుడు గుంతల నిర్మాణం, బండ్ పనులు, డ్రైనేజ్ క్లీనింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.ఈ విషయాలపై స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కూడా హైడ్రాతో కలిసి మాన్సూన్ సమస్యలపై సమన్వయంతో పని చేస్తారు.త్వరలో ప్రత్యేక సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తాము" అని హామీ ఇచ్చారు.ఈ అభ్యర్థనలు నగర ప్రజల మాన్సూన్ సమస్యల నివారణకు ఉపయోగపడాలని బీజేపీ కార్పొరేటర్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్రహరీష్ రెడ్డి



**హనుమకొండ జిల్లా జూన్ 11(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కాజిపేట్ మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ కుమ్మరిగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో45 వ డివిజన్ ఆఫీసర్ విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం, నాయకులు మాతాగి రవి, బత్తిని బాబు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నర్మెట్ట రవీందర్, మహిళా అధ్యక్షురాలు నర్మెట్ట కృష్ణవేణి, ప్రణయ్,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్




**–బడి బాట పట్టిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క.**

**జైనూర్: జూన్ 11 ( మన వార్త )** ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని, ప్రైవేట్ పాఠశాలలు వద్దని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యా యులతో కలిసి పాల్గొన్న సుగుణక్క విద్యార్థులకు పలకలు, చాక్లెట్లు, అరటి పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని, విశాలమైన తరగతి గదులు ఉంటాయని, ఆడుకోవడానికి మైదానాలు, తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన ఉంటుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ కామన్ డైట్ మెనూను అమలు చేస్తుందని,గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలకు వసతి సౌకర్యం, భవన నిర్మాణాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు షేక్ ముఖిద్,మాజీ సర్పంచ్ కనక ప్రతిభ,మండలం నాయకులు..మండడి లింగు, కనక గంగారాం, సీనియర్ నాయకుడు బాబు పఠాన్,అజ్జు లాల, గోపీచంద్,దౌలత్ రావ్, సిదేశ్వర్,ఉపాధ్యాయులు కనక సోనేరావ్,మండడి సోనేరావ్, ఆడ సెద్మా రావ్, కనక వెంకటేశ్వర్ రావ్, ఆత్రం మాణిక్ రావ్,గ్రామ పటేల్ భగవంత్ రావ్,దేవారి కనక కొద్దు, హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు జూగ్నక్ ధర్మేందర్,అకోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి



**-మున్నూరు కాపు సంఘం మద్దత్తు...**

**వేములవాడ,జూన్ 11(మనవార్త)** మున్నూరు కాపు సామజిక వర్గం నుండి వేములవాడ శాసనసభ్యులుగా ఎన్నికయిన ఆది శ్రీనివాస్ కు మంత్రి వర్గంలో చోటు ఇవ్వాలని వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తులు అధికంగా ఉన్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికయిన ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన చేసి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ధ్వజమేతారు. దేశానికి అన్నం పెట్టె కాపు కులస్తుల నుండి ఆది శ్రీనివాస్ ఎన్నికయినప్పటికి రాష్ట్ర అధిష్టానం గుర్తింపు ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, వారల దేవయ్య, ఉపాధ్యక్షులు నామాల రాజేశం, మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, కోశాధికారి రామతీర్థం వెంకటేష్, ఇప్పపుల వినోద్, నామాల శేఖర్, శ్రీధర్, మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్, చిలుక దేవరాజు, బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట జూన్ 11 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి వేణు రావు జన్మదిన సందర్భంగా బుధవారం రోజున వేణు రావు యువసేన సభ్యులు తన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేణు రావు కు గజమాల వేసి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేణు రావు యువసేన సభ్యులు,అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల నూతన కార్యవర్గం ఎన్నిక..



**ఇల్లంతకుంట జూన్ 11 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కురుమ సంఘం లో సిపిఐ ఇల్లంతకుంట 13వ మండల మహాసభ బుధవారం రోజున నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్ వహించారు.ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటివేణు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుంటీ వేణు మాట్లాడుతూ దేశంలో ఆపరేషన్ కగార్ పేరు మీద వేలాది మంది పొట్టను పెట్టుకుంటున్నా బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి మావోయిస్టులను శాంతి చర్చలకు పిలిచి మావోయిస్టు పార్టీ కోరుకున్న విధంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించే పరిష్కరించాలి ఆపరేషన్ కగార్ పేరుమీద సిపిఐ ఎంఎల్ మావోయిస్టు పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబర్ల కేశవరావు హత్య పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ సుధాకర్ ను కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం పట్టుకొని కోర్టులో హాజరు పొంచాల్సిన అవకాశం ఉన్నప్పటికీ నిరాయుదులుగా దొరుకుతున్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులను క్రూరంగా హత్య చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.రాబోయే స్థానికంగా ఎన్నికలలో సిపిఐ పార్టీ నుంచి ఇల్లంతకుంట మండల జడ్పిటిసి 6 ఎంపీటీసీలకు లౌకిక వామపక్ష ప్రజాతంత్ర వాదులతో కలిసి పోటీ చేయాలని జిల్లా పార్టీ నిర్ణయించింది మూడు సంవత్సరాలకు నూతన నాయకత్వాన్ని కూడా ఎన్నుకోవడం జరిగింది అన్నారు.ఈ మండల మహాసభకు మండల కార్యదర్శిగా తీపి రెడ్డి తిరుపతిరెడ్డి,ఏడుగురు తోటి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది.నిర్వాసిత గ్రామమైన అనంతగిరి ప్రజలకు పూర్తిస్థాయిలో ఆర్,ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని నిర్వాసితులు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల ఇవ్వాలని మండలంలో 20,000 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి.ఈ ఆక్రమణలపై పోరాడుతూ భూమిలేని నిరుపేదలకు భూములు పంచె కార్యక్రమానికి సిపిఐ పూనుకోవాలి మరియు ఈనెల 16న సిపిఐ నాలుగవ జిల్లా మహాసభలు లహరి ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి.ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నారు.మొన్న పండించిన ధాన్యం ప్రభుత్వము కొనుగోలు చేయడం మూలంగా 500 బోనసు జిల్లా వ్యాప్తంగా ఐదు కోట్ల రూపాయలు బకాయి ఉన్నాయి వీటిని వెంటనే రైతాంగానికి ఇవ్వాలి మరియు ఇంటి లేని నిరుపేదలందరికీ ప్రభుత్వమే డబల్ బెడ్ రూమ్ లు కట్టించి ఇవ్వాలి అని సిపిఐ పార్టీ ద్వారా స్థానిక ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బోడ లక్ష్మారెడ్డి,గొల్లపల్లి శ్రీనివాస్,అబ్బాసని రవి,మంద అనిల్ కుమార్,పెండేల ఆధిత్య, బండారి చందు,జుట్టు సూర్య, గాండ్ల అనిల్, సావనపెల్లి విష్ణు,రాజు,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## 65 డివిజన్ ఎల్లాపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రభుత్వ

## భూములు కాపాడాలని అధికారులకు ప్రజల విన్నపం



**హసన్ పర్తి జూన్11(మనవార్త ప్రతినిధి)** :హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ లో బుధవారం రోజున భూభారతి రెవెన్యూ సదస్సు పైలట్ ప్రాజెక్టులో అధికారులకు వివిధ రకాలైన భూ సమస్యలపై దరఖాస్తుల ద్వారా వేడుకున్నారు ఇందులో ముఖ్యంగా 1. సాదా బైనమా కొనుగోలు పట్టా చేయించుటకు వచ్చిన దరఖాస్తులు 2, వారసత్వంగా రావలసిన భూములపై దరఖాస్తులు 3,పట్టా వీరిదే కానీ వేరొకరు పట్టా చేసుకున్న దాని దరఖాస్తులు 4, భూమి ఉండి రికార్డుల్లో పేరు లేకుండా మరియు అమ్ముకున్న వ్యక్తి పేరు లేకుండా వేరొకరి పేరుపై వేరొకరి పేర్లపై ఉన్నటువంటి దరఖాస్తులు 5 ప్రభుత్వ భూములను కాపాడాలని ఇలా పలు సమస్యలపై ఈ రాష్ట్రంలో ధరణి పోర్టల్ తీసివేసి పేద ప్రజలతో పాటు అన్యాయంగా ఒకరి భూమిని కబ్జా చేయకుండా భూభారతి పైలట్ ప్రాజెక్టును తీసుకువచ్చి భూములపై అన్యాయం జరిగినటువంటి వ్యక్తులకు తో పాటు ప్రభుత్వ భూములు కూడా అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరిగేలా.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూ బాధితుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు అదే సమయంలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు అనగా246 గ్రామపంచాయతీ చేపల ఫోరం చేపల ఉత్పత్తి కేంద్రం సర్వే నెంబర్.316 గ్రామపంచాయతీ అంగడి, సర్వే నంబర్ 312 సాంబ చెరువు సాయిని చెరువు.సర్వే నెంబర్ 341 పెద్ద చెరువు తదితర ప్రభుత్వ భూములను కాపాడాలని నయాబ్ తహసిల్దార్ మరియు ఆర్ ఐ లకు గ్రామ ప్రజలు దరఖాస్తులు అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ గ్రామ మాజీ సర్పంచ్ లు దీవెనబోయిన కుమార్ స్వామి పాడి రామకృష్ణారెడ్డి గ్రామ కారోబార్ దాది కుమారస్వామి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు రేణు కుంట్ల చిరంజీవి వీరబోయిన తిరుపతి జన్ను ప్రవీణ్ గోపరాజు కుమారస్వామి భాష బోయిన కుమారస్వామి బన్నీ నేదునూరి శ్రీనివాస్ నాగం పైడి ఓడపేల్లి శ్రీనివాస్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి బిజెపి మండల అధ్యక్షుడు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి



**చేగుంట జూన్ 11 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** రాష్ట్ర ప్రభుత్వం ఎర్పడి 18 నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీ లకు నిదులు విడుదల చేయక పోవడం ప్రభుత్వ శాతకానితనానికి నిదర్శనమని, బిజెపి మండల అధ్యక్షుడు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కూడా నెరవేర్చలేదని,అమలు కాని హామీల నిచ్చి,ఉచిత పధకాలను ప్రవేశపెట్టి గ్రామ పంచాయతీ లకు నిదులు విడుదల చేయక పంచాయతీ కార్యదర్శులకు శాపంగా మారిందనీ అప్పులు చేస్తు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు, ఊరురా సొనియా గాందీ విగ్రహాలు పేడుతానన్న ముఖ్యమంత్రి కి పంచాయతీ లకు నిదులు ఇయ్యాల నే సోయి లేదని, వర్షాకాలంలో అంటు వ్యాదులు సోక కుండా ఉండాలంటే గ్రామమంతా శుబ్రంగా ఉండాలనీ,పని చేసే పారిశుద్ధ్య కార్మికుల కు నేల నేల జీతాలు రాక వాల్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ల డిజిల్ బిల్లు లు రాక పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ తాళం చెవి లు మండల అభివృద్ధి అధికారి కి అప్ప చెప్పవలసి వచ్చిందని, తెల్లవారితే గ్రామాలలో చెత్త తో నిండి పోతాయి అంటు వ్యాదులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ లకు నిదులు విడుదల చేయాలనీ, ఒకవేళ నిధులు విడుదల చేయకపోతే భారతీయ జనతా పార్టీ తరపున దర్నాలు, రాస్తారోకో లు, చేపడుతామని చేగుంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి కుమ్మరి నర్సింలు జూకంటి శోభన్, సాయిబాబా, వేణుగౌడ్, భూపాల్ రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంవత్సరం ప్రారంభం నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**-విద్యాలయాలలో ఏర్పాట్లపై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్...**

**హనుమకొండ జూన్ 11(మనవార్త ప్రతినిధి):**2025-26 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు,అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన,క్రీడలు,కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ,అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్ లో అత్యుత్తమ ర్యాంక్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సిందుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్,జిల్లా సమన్వయ అధికారిణి ఉమామహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## క్రీడల వల్ల మంచి ఆరోగ్యం తోపాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు



**-భువనగిరి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**
క్రీడల్లో శిక్షణ పొందిన వారికి మంచి ఆరోగ్యం తోపాటు ప్రభుత్వ అందించే ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్ అవకాశాలు ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు అన్నారు .మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర యువజన , క్రీడల శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ఖో -ఖో , వాలి బాల్ , కబడ్డీ , రన్నింగ్ తదితర క్రీడలపై 8 నుండి 14 సంవత్సరాల వయస్సు గల సుమారు 110 మంది బాల బాలికలకు 41 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు , క్రీడాకారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ ఎస్ఐ ఎం. అనిల్ కుమార్ , వేసవి శిక్షణా శిబిరం ఇంచార్జీ పిట్టల అంజయ్య , గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఏదునూరి మల్లేశం , యాదాద్రి భువనగిరి జిల్లా ఖో-ఖో ఆర్గనైజర్ సెక్రెటరీ పల్లె రమేష్ రెడ్డి , బోల్లేపల్లి అశోక్ , బాతుక అశోక్ , పిట్టల శ్రీశైలం , సందీప్ , సాయినాథ్ , భార్గవి , వర్షిత , సోహెల్ గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వంట కార్మికుల బకాయిలు చెల్లించాలంటూ

# ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన



**-బిల్లులు వెంటనే చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం సిఐటియు జిల్లా నాయకురాలు బాలమణి...**

**చేగుంట జూన్ 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నేటినుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున బకాయి ఉన్న మధ్యాహ్న భోజనం వంట కార్మికుల బకాయి ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, చేగుంట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన వంట కార్మికులు ఆందోళన చేపట్టారు, వీరికి సీఐటీయూ జిల్లా నాయకులు బాలమని మద్దతు పలికారు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల బిల్లులు త్వరగా చెల్లించాలని వారు మండల విద్యాధికారి నీరజను కోరారు,అనంతరం సిఐటియు నాయకులు బాలమణి మాట్లాడుతూ నాణ్యమైన భోజనం అందించాలని చెబుతూ బిల్లులు మాత్రం చెల్లించకుండా నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆమె అన్నారు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు అప్పులు చేసి వంటలు చేస్తుంటే నెలలు గడుస్తున్నా వాళ్లకు బిల్లులు చెల్లించకపోవడం సమంజసం కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, రేపటినుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నందున బకాయి ఉన్న వంట కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బాలమని తోపాటు మధ్యాహ్న భోజన వంట కార్మికులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణ...



**శంకరపట్నం:జూన్11(మన వార్త ప్రతినిధి నేరేళ్ళ సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్,మెట్ పల్లి గ్రామాల్లో రైతు వేదికలలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను,నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వకారణం అనే ఉద్దేశంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమాన్ని మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి,భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా. మహేష్ శాస్త్రవేత్త,మానకొండూర్ ఏడిఏ శ్రీధర్,మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్,ఏఈఓ లు కీర్తన,తిరుపతి,రైతులు పాల్గొన్నారు.

## కోడెలను పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటాం కలెక్టర్ సందీప్ కుమార్



**-వ్యవసాయ అవసరాలకు మాత్రమే కోడెలను వినియోగించాలి..**

**-తిప్పాపూర్ గోశాలలో 190 జతల కోడెల పంపిణీ..**

**వేములవాడ , జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

గోశాలలో పంపిణీ చేసే కోడెలను పక్కదారి పట్టిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 190 జతల కోడెలను 380 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజపూర్ లో నీటి కోసం మహిళల దర్నా



**-అధికారుల హామీతో ధర్నా విరమించిన మహిళలు...**

**గజ్వేల్ జూన్ 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజపూర్ గ్రామంలో బుధవారం మహిళలు కాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ వరదరాజ్ పూర్ గ్రామంలో దాదాపు రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు, కాగా ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీడీవో, ఎంపీవో ప్రభుత్వ అధికారులు వరదరాజ పురం గ్రామానికి చేరుకొని, నీటి సమస్య వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు

# నడిపిన 17 మందికి 17,000/- వేల రూపాయల జరిమానా



**గజ్వేల్ జూన్ 11( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 17, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 17 మందికి 17,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని ఒడి బియ్యం సమర్పణ



**మర్కుక్ జున్ 11,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం మర్కుక్ గ్రామంలో భావనందపురం రోడ్డులో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహామునికి మంగళవారం సుర్వి సునీత బాలరాజు దంపతులు అమ్మవారికి బోనాల సమర్పణ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని అభిషేకం ఒడి బియ్యం సమర్పణ అనంతరం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా సునీత బాల్ రాజు గౌడ్ దంపతులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండి పాడి పంటలు పండి ప్రజలందరూ ఆర్థికంగా ఎదిగి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ముత్యాలు, శంకర్ గౌడ్, అనిత, సుజాత, ప్రియాంక అశోక్ గౌడ్, భాను, రాజు కీర్తన, బాల్ నర్సు గౌడ్, కమలమ్మ, లలిత, కృష్ణమూర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దుగోడ మిషన్ లో చేయి ఇరికి వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం:జూన్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

దుగోడ మిషన్ లో చేయి ఇరికి ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ముతోజు శ్రీనివాస్ (40)రోజువారి పనిలో భాగంగా బుధవారం రోజున దుగోడ మిషన్ తో పనిచేస్తుండగా అకస్మాత్తుగా శ్రీనివాస్ కుడి చేయి దుగోడ మిషన్లో ఇరకడంతో కుడి చేయి బొటనవేలు నుజ్జు నుజ్జు అయి తీవ్ర రక్తస్రావం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలెట్ కాజా ఖలీలుల్లా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

## గవర్నర్ పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 12వ తేదీన ( అనగా రేపు) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పోచంపల్లి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం రోజు పోచంపల్లి మండలంలోని టూరిజం పార్కు లో గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ , చేనేత జౌళి శాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ , ఇ ఇ అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్ , ఎలక్ట్రిసిటీ , ఫైర్స్, పంచాయితీ , ఈ ఈ పంచాయతీ రాజ్ , వైద్య శాఖ , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , డీసీపీ అక్షాంక్ యాదవ్ , చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , చౌటుప్పల్ ఎసిపి , ఏ.డి హ్యాండ్ లూమ్స్ , పోలీస్ అధికారులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించేందుకు సిద్ధంగా ఉన్న యూనిఫామ్స్



**చేగుంట జూన్ 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 4746 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాధికారి నీరజ తెలిపారు, చేగుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ కుట్టించి మండల విద్యాధికారి నీరజకు ఐకెపి ఎపిఎం లక్ష్మి నరసమ్మ అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి నరసింహతో పాటు సీసీలు స్వామి, శ్వేత, రామస్వామి, అంజ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 11( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నాగా సీతారాములు ను టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా నియమించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మచ్చ లేని మనిషి, పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే నాయకుడు నాగా సీతారాములు అని పదేళ్లుగా ఎన్నో కష్టనష్టాలకోర్చి కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని ముందుకు నడిపిన ఆయనకు గతంలో టీపీసీసీ సభ్యులుగా, ఇప్పుడు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించడానికి ఇది నిదర్శనమన్నారు. పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారం కొరకు కష్టపడి పని చేసిన వారిని ఏ ఒక్కరిని కూడా పార్టీ వదిలిపెట్టదని, వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం తప్పక ఉంటుందన్నారు. మాజీ కౌన్సిలర్స్ కాసుల వెంకట్, ఎంఏ రజాక్, మాదా శ్రీరాములు,రామవరం పట్టణ సీనియర్ నాయకులు ఎస్.కె హుస్సేన్ హరి సింగ్, దొమ్మేటి.నాగేశ్వరరావు, ఎస్.కె అయూబ్,జెట్టి మోహన్, చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్, సారేపల్లి శేఖర్, కీసర కిరణ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ హుస్సేన్, చాపలమడుగు లక్ష్మణ్, రాధాకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, మందా మల్లేష్, తేజావత్ శ్రీను, శశి, కళ్యాణ్, తదితరులు నాగా సీతారాములు ను కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించి సన్మానించారు.

## మాల కమ్యూనిటీ హాల్ కి భూమి పూజా చేసిన మాల కులస్తులు




**హసన్ పర్తి జూన్11(మనవార్త ప్రతినిధి):** 66వ డివిజన్ హసన్ పర్తిలో మాల కులస్తులు కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి పూజా చేశారు. 66వ డివిజన్ హసన్ పర్తిలో 12వ వార్డు గణేష్ నగర్ లో హసన్ పర్తి మాల కులస్తుల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ మాల కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి కొబ్బరి కాయ కొట్టి పూజా చేశారు. ఈ సందర్భంగా పోతరాజు ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం మాల ల హక్కుల కోరకు పూర్తి స్థాయిలో పోరాడుతానని, మాల కమ్యూనిటీ భవనం పూర్తి అయ్యేలా అన్నివిధాల సహకరిస్తానని,మాల కులస్తుల భవనానికి సహకరించిన బీసీ,ఎస్సీ కులస్తుల పెద్ద మనుషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు గరిగె రాజేష్,గరిగె రాజు కుమార్, గరిగె రాజు,సురేందర్,పోతరాజు సత్యనారాయణ,మల్లికార్జున్, వీరస్వామి,ప్రభాకర్,రమేష్, జ్ఞానేశ్వర్,పప్పుల బిక్షపతి, గణపతి,కుమారస్వామి పాల్గొన్నారు.

## అమ్మ ఒడి అంగన్వాడి ఇంటింటి కార్యక్రమం లో ర్యాలీ నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు



**చిన్నశంకరంపేట, జూన్ 11(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
అమ్మ ఒడి అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా బుధవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి భవిష్యత్తును చూపాలని కోరుతూ చిన్నారులకు గులాబీ పువ్వు అందజేశారు. రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు ఆట పాటలతో ఓనమాలు అర్థమయ్యే విధంగా నేర్పిస్తామని అంగన్వాడి కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత పాటించాలి



**చిన్న శంకరంపేట జూన్ 11 (మన వార్త ప్రతిని నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో సిసిహెచ్ మరియు పారిశుద్ధ కార్మికులకు మిర్జాపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు, పరిశుద్ధ కార్మికులు నేటి నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్నందున తరగతి గదులను క్రీడా మైదానాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె సూచించారు, స్కావెంజర్లు ప్రతిరోజు పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే పిల్లల యొక్క మంచి అభ్యసనానికి బాగుంటుందని, పిల్లలలో మంచి క్రమశిక్షణ అలవాటు ఉందని ఎంఈఓ పుష్పవిని తెలిపారు వంట కార్మికుల సైతం వంట చేసేటప్పుడు తలకు టోపీ అప్రాన్ చేతికి గ్లౌజులు ధరించాలని, వంటకు వాడే పాత్రలను కూరగాయలను శుభ్రం చేసుకోవాలని అప్పుడే మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా పిల్లలకు అందించవచ్చని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఎంఈఓ పుష్పవిని తన సొంత డబ్బులు వెచ్చించి వంట నిర్వాహకులకు టోపీలను అందజేశారు, ఈ కార్యక్రమంలో మిర్జాపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఆపరాన్ హెడ్ క్యాప్ లను అందించడంతో వంట కార్మికుల హర్షం వ్యక్తం చేశారు,

## మారుతినగర్ లో మట్టి రోడ్డు పై గుంతలు పిడ్చివేత



**జమ్మికుంట, జూన్ 11( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు మారుతి నగర్ లో మట్టి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, మట్టి రోడులో గుంతలు ఏర్పడి కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాజి కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. కమిషనర్ స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏఈ నరేష్ ను ఆదేశించారు. అధికారులు దగ్గరుండి పిచ్చి మొక్కలను తొలగించి, గుంతలను పూడ్చివేశారు. కాలని వాసులు మాజీ కౌన్సిలర్ శ్రీలత – సంపత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మట్టి రొడ్డుతో అనునిత్యం అవస్థలు పడుతున్నామని సిసిఐ రోడ్డు వేసి,సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని కమిషనర్ ను కాలని వాసులు కోరారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సులు

**చిన్నశంకరంపేట, జూన్ 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ మన్నన్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండలంలోని చందంపేట గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోగా రెవెన్యూ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించడం కోసమే భూభారతి రెవెన్యూ శాసన నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సంస్థలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయ భూముల సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో రైతు వేదికలో సమావేశం



**–వాజేడు,వెంకటాపురం మండలాలకు ఒకే సారి మంజూరు పత్రల పంపిణి కార్యక్రమం...**

**వాజేడు జూన్ 10 మనవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా పేదవాడికి సొంత ఇల్లు కల నెరవేర్సలానే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారిని గుర్తించి వాజేడు మండలంలో 425 ఇండ్లు మంజూరు చేసారు. బుధవారం రోజున పేరూరు, చెరుకూరు రైతు వేదికలో మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు లబ్ధిదారులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతగా మండలంలో మట్టి గోడలు,ఇల్లు లేనివారికి, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి వాజేడు మండలంలో 425 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని మంజూరు పత్రాలు అందించిన వెంటనే ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేసిన స్థలంలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మిచుకోవాలని,వేరే ప్రదేశంలో కట్టుకుంటే అప్లోడ్ లో ఇబ్బందులు వస్తాయని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు కనిష్టంగా 400 నుండి 600 చదరపు అడుగుల లోపు నిర్మించుకోవాలని అన్నారు.మొదటగా పునాది అయినప్పుడు లబ్ధిదారులు ఫోటో దిగితే లక్ష రూపాయలు, గోడలు పూర్తయితే మొరో లక్ష రూపాయలు, స్లాఫ్ వేసాక రెండు లక్షల రూపాయలు,ప్లాస్టింగ్ మొత్తం పనులు అయిపోయిన తరువాత లక్ష రూపాయలు లబ్ధిదారుల అకౌంట్ లో జమవుతాయాని మొత్తం 5 లక్షలు రూపాయలు జమ అవుతాయాని అన్నారు. లబ్ధిదారులు ఎవరికి ఇండ్లు విషయంలో డబ్బులు ఇవ్వకండి అని ఇందిరమ్మ ఇండ్లు మీకు ఇండ్లు లేవని ప్రభుత్వం గుర్తించి ఇస్తుందని,మేము మీకు ఇండ్లు మంజూరు చేయించామని మీకు ఎవరైనా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే డబ్బులు ఇవ్వవద్దని ఆ సందర్భంగా తెలిపారు. ఎవరైనా ఇల్లు నిర్మించుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళలు సమాఖ్య గ్రూప్ లో ఉంటే శ్రీనిధి ద్వారా లక్ష రూపాయల వరకు లోన్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.ఇండ్లు లేని వారు ఇండ్లు ఇక రావని అపోవా చెందవద్దని విడతల వారీగా ఇండ్లు ఇండ్లు లేని వారికీ మంజూరు అవుతాయని అన్నారు.ప్రతి మహిళ సమాఖ్య గ్రూప్ లలో ఉంటే ఏదైనా రాష్ట్ర పథకాలు అందించడం జరుగుతుంది అని లేని వారు గ్రూప్ లో చేరాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మహిళ లబ్ధిదారులకు లోన్ కావాలి అన్నవారికి మంచిగా లోన్ తీసుకొని కడుతున్న మహిళలకు మాత్రమే లోన్ మంజూరు చేయిస్తామని,పురుష లబ్ధిదారులకు లోన్ మంజూరు చేయడం జరగదని తెలిపారు.వాజేడు, వెంకటాపురం రెండు మండలల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు త్వరలో మంజూరు పత్రల పంపిణి కార్యక్రమం ఉంటుందని ఎవరు కూడా ఏటూరునాగారం లో జరిగే కార్యక్రమంకు వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ దివాకర.టి.ఎస్ తెలిపారని తెలిపారు.

## కమిషన్ పేరిట కక్ష సాధింపు చర్యలు



**హనుమకొండ జూన్11(మనవార్త ప్రతినిధి):** నీళ్లు నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి.ఆ గమ్యాన్ని ముద్దాడి.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన యోధుడు పోరాట వీరుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఏర్పాటు చేసిన కమిషన్ ముందుకి బుధవారం రోజున కేసీఆర్ హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ కు హాజరు కాగా.అక్కడికి దాస్యం వినయ్ భాస్కర్ పశ్చిమ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ తాగునీటి,సాగునీటి తండ్లాటను తీర్చిన అపర భగీరధుడు కేసీఆర్ గారిని అన్నారు.60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయానికి కనీసం ఒక్క పంటకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని, కేసీఆర్ రెండున్నర ఏళ్లలో తాగునీటి సాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టుల పునరుద్ధరణ,రీ డిజైన్ లతో గోదావరి, కృష్ణ నది జలాలను ఒడిసిపట్టి తెలంగాణ మాగాణాలకు తరలించారని కొనియాడారు.తెలంగాణకు సాగు, తాగు నీరు విషయంలో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. నీళ్లు ఇచ్చిన కేసీఆర్ పై నిందలు మోపడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలతోనే కేసీఆర్ ని ఇబ్బంది పెట్టాలని, తెలంగాణను మళ్లీ ఎడారిగా చేయాలని చూస్తున్నారని విమర్శించారు.కేసీఆర్ దర్శనీకత, కార్య దక్షతతోనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తై,తెలంగాణ కోటి ఎకరాల మాగణం సాకారం అయింది,మూడు కోట్ల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి తో దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన నిలిచింది తెలంగాణలో నీలి విప్లవం, హరిత విప్లవం సృష్టించిన సృష్టికర్త కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ కమిషన్లు కేసీఆర్ ను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా.ప్రజల హృదయాల్లో ఆయన సాగునీటి తాగునీటి అవసరాల కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ పరిశీలించిన తహసిల్దార్ రజనీకుమారి



**రామాయంపేట జూన్ 11 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
రామాయంపేట మండలం ధర్మారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నేటి నుండి ప్రారంభమైన ఎగ్ బిర్యానీ ని ఆమె పరిశీలించి అక్కడే భోజనం చేశారు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందించడం జరుగుతుందని గర్భిణీ స్త్రీలతో పాటు అంగన్వాడి విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం..




**జమ్మికుంట/ఇల్లందకుంట,11( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి పిల్లలను పంపిస్తే పిల్లలకు పోషకాహారం అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంగ్లీష్ బోధన అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయనీలు సుజాత, లీల, పరమేశ్వరి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## పట్టణంలో విలీన ప్రాంతాలను అభివృద్ధిలో ముందు ఉంచుతాం..




లి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్.

**జమ్మికుంట, జూన్ 11( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తగా విలీనమైన ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి ప్రాంతాలతో పాటు అయ్యప్ప టెంపుల్ ఏరియా, జర్నలిస్టుల కాలనీ, మారుతీనగర్ ఏరియా ప్రాంతాలలో డ్రైనేజ్, పారిశుధ్య పనులను సర్వే చేయించి, ఆ చోట్ల అవసరమయ్యే రోడ్లు, డ్రైనేజ్ ఎస్టిమేట్ వేయించి సీడీఏంఏ దృష్టిలో పెట్టి నిధుల మంజూరు అయిన వెంటనే పనులు చేపించి పట్టణ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. మారుతీనగర్ సమీపంలో రోడ్లపై ముళ్ళ కంపల వల్ల మురికి నీరు వెళ్లకుండా అడ్డుపడుతున్నాయని, బుధవారం జేసీబీ సహాయంతో వాటిని తీసివేసి నీరు సాఫీగా వెళ్ళే విధంగా చేసినట్లు ఆయన తెలిపారు. ఆస్తి పన్నులో, 5శాతం రిబేట్ లో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట పట్టణ ప్రజలకు , వార్డులలో మౌలిక సదుపాయాలు సమకూర్చే విధంగా చూస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా ధ్యేయం ప్రతినిత్యం అభివృద్ధి దిశగా కొనసాగుతాం




**కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**తెలంగాణ స్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్11, మనవార్త**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని పవనగిరి కాలనీలో సి ఎస్ ఆర్ కాలనీ నుండి బి ఎం ఎస్ యాదవ్ కాలనీ వరకు సుమారు రూ:-26.20 లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని అదేవిధంగా సి ఎస్ ఆర్ కాలనీ నుండి బి ఎం ఎస్ యాదవ్ కాలనీ,లక్ష్మీ నగర్ కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, వీరన్న గుట్టకు కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఉండే సి.సి రోడ్డును తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేసుకుంటూ అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని మరియు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిల్ గౌడ్, హరినాథ్, హరిప్రసాద్, కృష్ణ గౌడ్,గుట్ట రాజేందర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహుడు, నరేష్,భాస్కర్ యాదవ్,ఎర్ర శ్రీను, నాయక్, యాదగిరి, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ యాదవ్,శేఖర్ యాదవ్ కాలనీ వాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసిన సీఐ చేరాలు



**హసన్ పర్తి జూన్11(మనవార్త ప్రతినిధి):** మంగళ వారం రాత్రి హసన్ పర్తి గ్రామ శివారులో గల ఔసలోని కుంటలో గల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు వెళ్లగా,అక్కడ రెండు వాహనాలు ఒక జెసిబి, ఒక ట్రాక్టర్ కుంట రోడ్డు దగ్గరలో గలవు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మట్టి తరలించడానికి కుంటలోకి వెళ్తున్నామని చెప్పారు, వెంటనే వాటి డ్రైవర్లను, యజమానులను ఆకుల సందీప్ గ్రామం దత్తాత్రేయ కాలనీ,అతని జెసిబిని,అతనికే చెందిన ట్రాక్టర్ దాని డ్రైవర్ ఉడుత సుధాకర్ లను, కనుపర్తి కిరణ్ గ్రామం హసన్పర్తి వారి వాహనాలను చట్టరీత్యా చర్య గురించి,హసన్ పర్తి తహసిల్దార్ ముందట బైండోవర్ చేశామని హసన్ పర్తి పోలీసులు సీఐ చేరలు తెలిపారు.

## బిజిగిరిషరిఫ్ లో భారతి -రెవిన్యూ సదస్సులు




**జమ్మికుంట, జూన్ 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం బిజిగిరిషరిఫ్ గ్రామంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి బుధవారం న రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ భూ సమస్యలపై 86 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమానికి తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ , శంకర్ , ఎం పీ ఎస్ ఓ, సర్వేయర్ ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ పునర్ నిర్మాణానికి విరాళాలు..



**జమ్మికుంట, జూన్ 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి దాతలురూ10, 116 చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు. గత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా దాతలు అంబాల ప్రభాకర్ (ప్రభు),మెకానిక్ రాంపల్లి మధు దేవాలయాల అభివృద్ధికి విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పోసిన సత్యనారాయణ, కస్తూరి రాములు, గుర్రాల మల్లారెడ్డి, పసరగొండ సదానందం, అనిల్ తదితలు పాల్గొన్నారు.

## వార్2 ఆగస్టు 14న థియేటర్స్‌లోకి...




ఎన్టీఆర్- హృతిక్ రోషన్ కలయికలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ వార్2 ఆగస్టు 14న థియేటర్స్‌లోకి రానుంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఓ క్రేజీ రూమర్ వినిపిస్తోంది.ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం స్పెషల్ వీఎఫ్ఎక్స్‌తో గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కిస్తున్నారట. యాక్షన్ విజువల్స్ అత్యుత్తమంగా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ మూవీలో రెండు పాటలు మాత్రమే ఉన్నాయట. పాన్ ఇండియా మల్టీస్టారర్స్‌లో 'వార్ 2' ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుందని అంచనా.

## 13న తెలుగులో 'పాపా' విడుదల




మంచి కథా, కథనం ఉన్న తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంటోంది. అందుకే అక్కడ హిట్టయిన చిత్రాలన్నీ తెలుగులోనూ విడుదలవుతున్నాయి. అలా తెలుగులో విడుదల కాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ చిత్రం 'డాడా'.కవిన్, అపర్ణాదాస్ జంటగా నటించిన ఈ చిత్రం తమిళంలో విడుదలై రికార్డులు సృష్టించింది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో 'పాపా' పేరుతో విడుదల కాబోతోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. 'పా పా' చిత్రాన్ని జేకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు ఎ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్ చేతుల మీదుగా విడుదల చేశారు.